విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 18, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలన వారంలోగా పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలనను వారంలోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్ అంశాలకు సంబంధించి తాసిల్దార్లతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ కు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో వాటిని పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా -2 ప్రకారం డేటాను రూపొందించాలన్నారు. గ్రామం వారీగా రిజిస్ట్రేషన్ అయిన వాటిని పరిశీలించాలన్నారు. భూముల కేటగిరిలో అవి చుక్కల భూములా, ఇనాం భూములా, ఫ్రీ హోల్డ్ అయిన భూముల విస్తీర్ణం ఎంత,

-5లో

లోపలి పేజీల్లో

పులివెందుల మెడికల్ కళాశాలకు

సీట్లు కేటాయించాలి

వైద్య మంత్రి సత్యకుమార్‌ది బాధ్యతారాహిత్యం

: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

పార్కింగ్.. టెన్షన్...

- వాహనదారులకు పార్కింగ్ ప్రదేశాన్ని చూపుని అధికారులు.
- జరిమానాలు విధిస్తున్న పోలీసులు

జమ్మలమడుగు పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఎప్పుడు పరిష్కారం లభిస్తుందో అర్థం కాని పరిస్థితి. పార్కింగ్ ప్రదేశం చూపించకుండానే పోలీసులు వాహనదారులకు జరిమానాలు వేస్తుండడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. గతంలో చాలా మంది పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు తప్ప సమస్యలు మాత్రం తీర్చలేకపోయారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని ఎగువ అబ్బవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామ సచివాలయ భవనాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులను ఎగువ అబ్బవరం గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు.

శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు: రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో వివిధ సమస్యలపై విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో నీటి సమస్య ఉందని ప్రజలు తమకు తెలుపుగా నేడు నూతన బోరును వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజులకే రాయచోటి నియోజకవర్గంలో దాదాపు 56 బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారు. ఈ సందర్భంగా కలిబండ గ్రామంలోని వీధి వీధి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిబండ గ్రామానికి చేరుకోగానే

-5లో

గ్రామాల అభివృద్ధికి ఉపాధి నిధులు !

- తొలి విడత రూ. 2.83కోట్లు
- మౌలిక వసతుల కల్పనకు వ్యయం
- 2025 మార్చి నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇటీవల జరిగిన ఉపాధి హామీ పథకం గ్రామ సభల ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి వీలుగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరైన రూ. 2కోట్ల 83లక్షల 80వేల మొత్తంతో మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. గ్రామ సభల ద్వారా సుమారు రూ. 9కోట్ల మేర పనులకు ప్రతిపాదనలు వెళ్లాయి. ఇందులో తొలివిడత రూ. 2కోట్ల 83లక్షల 80వేలు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా హనుమనగుత్తి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు రూ. 24.30లక్షలు, తుమ్మల పల్లె రూ. 35లక్షలు, వలసపల్లె రూ. 18.50లక్షలు తిప్పలూరు రూ. 10లక్షలు వైకోడూరు రూ. 17లక్షలు, ఇల్లూరు రూ. 9లక్షల మేర ఖర్చు చేయనున్నారు. చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీకి సంబందించి రూ. 1.70కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో ఆర్టీపీపీ రోడ్డు నుండి ఇల్లూరు గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మించనున్నారు. గత ఐదేళ్లలో గ్రామీణ రహదారులను వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పక్కదారి పట్టించడంతో

-3లో

విశ్వకర్మ జయంతి వేడుకల్లో కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతను మూలపురుషుడు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముకేశ్జిల్లా కలెక్టర్ తోపాటు బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ,

-5లో

వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ పట్టణంలోని, ప్రతి ఒక్క వికలాం గుడికి మూడు సెంట్లు ఇళ్ల స్థలం పక్కా బిల్డింగు, ఇవ్వాలని వికలాంగుల ఇండ్ల స్థలాల సాధన సమితి గౌరవాధ్యక్షుడు పడిగ వెంకట రమణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఇండ్ల స్థలాల సాధన సమితి ఆధ్వర్యంలో ఏఓ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పడిగే వెంకటరమణ మాట్లాడుతూ బద్వేల్ నియోజక వర్గం 7 మండలాలు, పరిసర ప్రాంతాలలో వికలాంగులు 5000 మంది పైగా ఉన్నారని తమ వికలత్వంతో జీవితం దుర్భర పరిస్థితులలో ఆర్థికంగా ఇబ్బం దులు గా గురవుతున్నారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వ అధికా రులు, ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు. వికలాం గులకు ఇళ్ల స్థలాలు సాగుభూములు ఇవ్వాలని ఎన్నో దపాలుగా అధికారులను ప్రజాప్రతినిధులకు విన్న వించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తపరిచాడు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఇళ్ల స్థలాల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం రమణ కదిరుల్ల ఉపాధ్యక్షులు ఖాదర్ భాష ప్రసన్నకుమార్, కేశవ,పెంచలయ్య, ఓబయ్య కేశవ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర– మదనపల్లె: ఏఐ ఎస్ఎఫ్ మదన పల్లి నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశం మదనపల్లిలోని ఎస్టీయూ భవన్ నందు సమావేశం వినయ్ అధ్యక్షత న జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావు హాజరయ్యారు. తదనంతరం వారు మాట్లాడుతూ రాజంపేటలో జరిగే అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారధి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే శోధక శక్తి అఖిలభారత విద్యార్థి సమా ఖ్య ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. జనరల్ బాడీ సమావేశం అనంతరం విద్య వ్యతిరేక విధానాల పైన భవిష్యత్తు ఉద్యమ ప్రణాళికను రూపొందించుకోవడానికి 36 మందితో నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేష్ సహాయ కార్యదర్శి లు గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్ భవిత, గంగారాణి నియోజకవర్గ గర్ల్స్ వింగ్ నాయకురాలు నిరీష, స్రవంతి, మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే జైలుకే:ఎస్ఐ

విశాలాంధ్ర –రామసముద్రం : విద్యార్థులు తెలిసి తెలియని చదివే వయసులో నేరాలకు పాల్పడితే జైలు పాల అవ్వాల్సిందేనని రామ సముద్రం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని దిన్నిపల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నేరాల పై అవగాహన కల్పించారు. ఎస్ఐ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని ఆ సాంఘిక కార్యకలాపాలు నేరాలలో కప్పించుకోవద్దని చెప్పారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరమని చెప్పారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మును స్వామి నాయక్, సిబ్బంది చంద్ర రాజు, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవ భారత సృష్టికర్త మోడీ:బిజెపి

విశాలాంధ్ర–వేంపల్లి: ప్రధాని మోడీ నవ భారత సృష్టి కర్త అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కొనియాడారు. వేంపల్లిలో మంగళవారం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా రాజీవ్ కాలనీ లోని మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దొంతు సుమన్, ఈశ్వర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, నామా చరణ్ ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, జనసేన నాయకులు డాక్టర్ నరేంద్ర బాబు, శ్యామ్, సొక్కం మల్లికార్జున,దేవా,మూర్తి ాయి, ఉదయ్, నాగేంద్ర, సుబ్బా రాయుడు, రవి శంకర్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

నగరంలో “స్వచ్ఛతా హీ సేవా” పర్యటన

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై. ఓ. నందన్ ఆధ్వర్యంలో, అదనపు కమిషనర్ కే. రాకేష్ చంద్రం సారథ్యంలో పాత బస్టాండ్ వద్ద “స్వచ్ఛ తా హీ సేవా” కార్యక్రమం సోమవారం నిర్వహిం చడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నగరపాలక కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొని పాత బస్టాండ్ పరిసరాలలో చెత్తను సేకరించి, శుభ్రతా కార్యక్రమం చేపట్టామని నగరంలోని పౌరులు పరిశుభ్రతపై అవగాహన కలిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణ పరిశుభ్రత కాపాడు కోవాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మెట బసవరాజు, రామకృష్ణ, ప్రసాద్, మేయర్ సిసి విశ్వనాథ్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు లక్ష్మీనా రాయణ, నాగసుబ్బయ్య, వివిధ ప్రాంతాల కార్పొ రేటర్లు, మున్సిపల్ సిబ్బంది, మరియు స్థానిక పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. “స్వచ్ఛతా హీ సేవా” ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకర మైన కడప నగరాన్ని నిర్మించడానికి కడప నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు.

వీరబల్లిలో: ఇంచార్జ్ ఎంపీడీఓ రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్ర మంలో భాగంగా వీరబల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి నుంచి బస్టాండ్ వరకు స్వచ్ఛత నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. భారత ప్రధాని మోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ స్ఫూర్తితో అక్టోబర్ రెండు గాంధీజీ జయంతి వరకు జరిపే స్వచ్ఛత వారోత్సవాలు లో భాగంగా ఈరోజు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలందరిలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు ప్రజలందరూ పరిశుభ్రతను తమ అనుదిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పరిశుభ్రమైన పరిసరాల ద్వారానే వ్యాధులను దూరం చేయ వచ్చుని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చుని ఈ సందర్భంగా ఎంపీడీవో రామ చంద్ర రెడ్డి, వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు , కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ సైన్స్ అధికారి పల్లం రామచంద్ర , ఒడివీడు టీడీపీ నాయకులు చలపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రెడ్డయ్య పలువురు అధికారులు ఉపాధి హామీ సిబ్బంది , వెలుగు సిబ్బంది, పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో: మండలంలో నికలిచెర్ల పంచాయతీ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో మానవహారం నిర్వహించి స్వచ్ఛత హి సేవకార్యక్రమం గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రతిఙ్ఞ చేసారు పరిశుభ్రత గురించి ప్రజలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒసిఒ వెంక టనర్సయ్య కళాశాల సిబ్బంది రవీంద్ర హైస్కూల్ హెడ్మాస్టర్ రవిచంద్ర మరియు యెన్ ఓ పలికి కలిచెర్ల గురమా వాండ్ల పల్లి పంచాయతీ సేకరటరీ, వైద్య , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్విడ్జర్లాండ్ యూనివర్సిటీతో ఎంఓయు కుదుర్చుకోనున్న ‘అన్నమాచార్య’

విశాలాంధ్ర – రాజంపేట: అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రో-చాన్సలర్ సి అభిషేక్ రెడ్డి ఇటీవల జ్యూరిచ్ విశ్వవిద్యా లయం, స్విడ్జర్లాండ్ ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చు కోవ డంపై చర్చలు జరిపారు. ప్రఖ్యాత జ్యూరిచ్ విశ్వ విద్యాలయం, దాని ప్రతిష్ఠాత్మక వరల్డ్ ర్యాంకింగ్‌లో 90వ స్థానంలో ఉన్నది. అన్నమాచార్య విశ్వ విద్యాలయం సాంకేతిక ప్రగతికి బలమైన భాగ స్వామిగా నిలుస్తుంది. ఈ అవగాహన ఒప్పందం కుది రిన తర్వాత, ఇరు విశ్వ విద్యాలయాల మధ్య విద్యార్థుల మార్పిడి సదుపాయం కలుగుతుంది, ఇది విద్యార్థులకు విభిన్న సాంస్కృతిక, విద్యా అనుభవాలను అందిస్తుంది. పరిశోధనల మార్పిడి ద్వారా ఇరు విద్యా సంస్థల ప్రగతికి తోడ్పాటును అందించాలన్న ఉద్దేశ్యంతో మౌలిక పరిశోధనలు జరగవచ్చు. అధ్యాపకుల మార్పిడి కూడా ఈ ఒప్పందంలో ఒక ముఖ్యాంశం, ఇది అధ్యాప కులకు, పరిశోధకులకు, నూతన ప్రాజెక్టులపై కలిసి పనిచేసే అవకాశం కల్పి స్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా అన్నమాచార్య విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుంది. విద్యార్థులకు జ్యూరిచ్ విశ్వ విద్యాలయంతో సహకారంగా ప్రఖ్యాత విద్యా, పరిశోధ నావకాశాలు లభిస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పద్ధతులు, విద్యా మార్గదర్శకాల మార్పిడి ద్వారా, అన్నమాచార్య విశ్వవిద్యాలయ ప్రోగ్రామ్‌లు మరింత బలపడతాయి. ఎంఓయు చేసుకోబోతున్నట్లు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి గంగిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్ మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు తెలియజేశారు.

ముగిసిన భాగవత పఠనం

విశాలాంధ్ర– లింగాల: లింగాల మండలం లోప ట్నూతల గ్రామం లో వెలసిన చెన్నకేశవస్వామి ఆలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన భాగవత పఠనం మంగళ వారం విజయవంతంగా ముగిసింది. ఈ నెల 11న భాగవత పఠనం ప్రారంభంకాగా అనంత పురం వైఎస్ఆర్ జిల్లాకు చెందిన భాగవత పండితులు పఠనం చేశారు. పఠనం అనంతరం ఆలయం చుట్టూ మహిళలు కలశ ప్రదర్శనచేశారు. అలవలపాటి నాగ భూషణంరెడ్డి ఆధ్వర్యం లో గ్రామస్తుల సహాయ సహకా రంతో కార్య క్రమాన్ని విజయవంతం చేశారు. కాగా చివరగా గురిజాల గ్రామా నికి చెందిన రామిరెడ్డి రామ చంద్రారెడ్డి బృందం వారు నిర్వహించిన బుర్రకథ అలరించింది. కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దల కు భక్త సమాజం నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు

విశాలాంధ్ర–తొండూరు: చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని ఎంపీడీవో విష్ణుప్రసాద్ అన్నారు. తొండూరు గ్రామంలోని మెయిన్ రోడ్డు బస్టాండ్ వద్ద స్వచ్ఛభారత్ దినోత్సవం సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు సర్పంచ్, ఎంపీటీసీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవి సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : నరేంద్ర మోడీ భారతదేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాబోతు రమేష్ నాయుడు వెల్లడించారు. ఒంటిమిట్టలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు శివరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్, సభ్యత్వ నమోదు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాట లు గంగిరెడ్డి, రామయ్య, భాను ప్రకాష్ ,గురుజీ వర్మ, కత్తి నరసింహులు, టకోలు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మదనపల్లిలో: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మరియు పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, యువ మచ్చ జిల్లా అధ్యక్షుడు వినోద్ , మక్కినేని వేణుగోపాల్, పిల్ల స్వామి నాయ క్, కోసూరి భవాని, భువనేశ్వరి సత్య, పూల నాగరాజు, కృష్ణయ్య వర్మ, మావిళ్ళ మధు, వసంత్ కుమార్, సంతోష్ , కొండయ్య శంకర్ రెడ్డి రెడ్డి ప్రసాద్ లోకేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్‌లో వినూత్న ఆలోచనలపై ఐడియాథాన్ పోటీలు

విశాలాంధ్ర–మదనపల్లె: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు వాతావరణ రక్షణ కోసం వినూత్న ఆలోచనలపై ఐడియాథాన్ పోటీ లను కలశాల నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ కార్యక్రమం ను జ్యోతి ప్రజ్వన తో ప్రారంభించారు. ఈ కార్యకమం లో ఆయన మాట్లాడుతూ సృజనాత్మకతను ప్రోత్సహించడానికి మరియు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన పెంచే ప్రయత్నంలో, వాతావరణ పరిరక్షణ కోసం ఇన్నోవేటివ్ ఐడియాస్‌పై ఐడియాథా న్‌ను నిర్వహించిందని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న వినూత్న ఆలోచనలను రూపొందిం చడానికి తమ కళాశాల నిర్వహిస్తున్న ఈ ఐడియాథాన్ ఒక మంచి వేదిక అని అన్నారు. పోటీలలో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో కో ఆర్డినేటర్ డాక్టర్ స్వప్నిల్ జైస్వాల్, విజయలక్ష్మి, దీపాంకర్ రాయ్ పాల్గొన్నారు.

ఫోటోలకే పరిమితం 'స్వచ్ఛతా సేవ'

విశాలాంధ్ర–యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో మంగళవారం జరిగిన స్వభావ్ స్వచ్ఛతా సంస్కార్ సేవా కార్యక్రమం అధికారులు, రాజకీయ శ్రేణుల ఫోటో ఫోజులకే పరిమితమై అపహాస్యమైంది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలలో పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు సంబంధిత యంత్రాంగం ద్వారా శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టేందుకు దీనిని రూపొందించారు. అయితే దురదృష్టవశాత్తు ఇక్కడ మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ రామ కృష్ణతో పాటు కూటమి పార్టీల శ్రేణులు పొరక కర్రలు చేతబట్టి ఫోటోలకు ఫోజులివ్వడం మినహా ఒక అంగుళం కూడా ఊడ్చక పోవడం చూపరులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ మాత్రం దానికి వీరు హాజరుకావడం దేనికని పురవాసులు చర్చించుకోవడం జరిగింది.

ప్రతిఒక్కరూ స్వచ్ఛభారత్‌లో పాల్గొనాలి : సీఐ

విశాలాంధ్ర–చెన్నూరు : ప్రతి మనిషి స్వచ్ఛభారత్ లో పాల్గొని తన ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని, అందరం కలిసి పరిశుభ్రమైన భారత్ ను నిర్మిం చుకుందామని సీఐ పురుషోత్తం రాజు పేర్కొన్నా రు. మంగళవారం స్వచ్ఛభారత్ లో భాగంగా చెన్నూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, అధికారుల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జీవన్ భాస్కర్ రెడ్డి, కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, ఆవుల బసిరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, సర్పంచ్ కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వారిష్, వార్డు మెంబర్ టీవన్ మహేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

..ఉపాధి నిధులు

(మొదటి పేజీ తరువాయి) గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది. రహదారులు, మురుగు నీటి కాలువల నిర్మాణం పనులు జరగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. రోడ్లకు కొత్తరూపు తీసుకురావాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. క్షేత్ర స్థాయిలో పరిశీలించి అత్యవసర పనులను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించింది. ఈ నేపథ్యంలో పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు రంగం లోకి దిగి గుర్తించిన పనులకు సంబంధించి రూపొందించిన ప్రతిపాదనలను ఉన్నతాధికా రులకు పంపారు. ఈ నేపథ్యంలో వాటికి ఆమోదం లభించిన కారణంగానే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాధ్యమయ్యా యని చెప్ప వచ్చు. 2025 మార్చి నెలాఖరులోగా వీటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు సాధ్యం కానున్నాయి.

రబ్బా చిన్న వీరన్న నేత్రదానం

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న రబ్బా చిన్న వీరన్న (57 సంవత్సరాలు) నేత్రదానం చేశారు. ఆయన మరణించడం తో భార్య వెంకట సుబ్బమ్మ, కుమారుడు విష్ణు వర్ధన్, కుమార్తె లు వీణా, విజయ శ్రీ, కోడలు మౌనిక, అల్లుళ్ళు రాజగోపాల్, సంతోష్, అన్న హౌసింగ్ విశ్రాంత ఈ ఈ వీరన్న, తమ్ముడు రమేష్ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి చెన్నారెడ్డి కాలనీ లోని మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి విజయవాడలోని డాక్టర్ అగ ర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల కు వెలుగు ప్రసాదిం చే నేత్ర దానం చేయాలన్న మానవ త్వం తో కూడిన మనసు ఉంటే చాలు అని, మనిషి మరణించినపుడు నేత్రదానం చేయదల చుకున్న వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే చాలు పార్థివ దేహం వద్దకే వచ్చి నేత్రాలు సేకరిస్తామని, ఈ బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదా యంగా అలవర చుకోవా లని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, తోటి ఉద్యోగులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మల మడుగు పట్ట ణం లోని సా యి పరమేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ శోభ పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలన మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మీకు తెలుసా ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాం పెయిన్ - 2024 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 12 నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు రెండు నెలల పాటు న్యాకో నేతృత్వంలో మీకు తెలుసా రాష్ట్రస్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహి చడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపల్ బాలచంద్రారెడ్డి, సీఈఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది సుమతి, భారతి, ప్రవీణ్ కుమార్, సిబ్బంది ,పాల్గొన్నారు.

నేడు అన్న క్యాంటీన్ పున:ప్రారంభం

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని తాడిపత్రి రోడ్డు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్ ను ప్రారంభించేందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి పున ప్రారంభిస్తారని నగర పంచాయతీ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొంటారు.

అర్హులందరికీ ఇళ్లు

విశాలాంధ్ర–పులివెందుల: ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తారని టీడీపీ కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, నాయకులు తాళ్లపల్లె వెంకటేశ్వర్‌రెడ్డి, ఖాసింవలి, రోటరీపురం రఫీ, పైడిపాలెం రమేష్‌లు అన్నారు. పులివెందుల పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద నూతనంగా నిర్మించిన ఇంటిని మంగళవారం వారు ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ లబ్ధిచేకూరు తుంద న్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ నెరవేరతాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వంద రోజులలో అంతా మేలు జరిగిందన్నారు. ఒక్క విజయవాడలో మాత్రం అనుకోకుండా వచ్చిన వరద ల వల్ల ప్రజలు తాత్కాలికంగా ఇబ్బంది పడినా చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో అక్కడ కూడా బాధితులకు న్యాయం జరిగిందన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే బ్రాహ్మణుల సంక్షేమం

విశాలాంధ్ర–వేంపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యమని కడప, అనంతపురం జిల్లాల బ్రాహ్మణ చైతన్య వేదిక నాయ కులు పివిఎస్ ప్రసాదరావు, సుగూ రఘునాథరావులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించి బ్రాహ్మణ అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తున్నదని బ్రాహ్మణ చైతన్య వేదిక కడప, అనంతపురం నాయకులు పీ.వీఎస్ వి ప్రసాదరావు, సుగూ రు రఘునాధ రావు తెలిపారు. 2024లో మన రాష్ట్రంలో 4 శాతం ఉన్నటువంటి బ్రాహ్మణులందరు కూడా ఏకతాటిపై నిలిచి బ్రాహ్మ ణుల ఓట్లన్నీ తెలుగుదేశం వైపు మళ్ళించడంలో చైతన్య వేదిక ప్రధానా పాత్ర పోషించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మరల అధికారంలోకి వచ్చి చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రిగా బ్రాహ్మణ అభివృద్ధికి సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడానికి అక్టోబర్ నెల చివరికి కానీ నవంబర్ మొదటి వారంలో గాని రాష్ట్రస్థాయి చైతన్య వేదిక సమావేశ ము గుంటూరులో ఏర్పాటు చేయదలచి నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి మళ్ళీ అధికారంలోకి తెచ్చేందుకు కూడా బ్రాహ్మణ చైతన్య వేదిక 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య వేదిక నాయకులు గుంటూరు జిల్లా నాయకులు హరి, నంద్యాల జిల్లా నాయకులు పవన్ కుమార్, ప్రకాశం జిల్లా నాయకులు పి.వల్లి కుమార్, టీ.సుదర్శన్ రావు, ఐ..భాస్కర్ రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరల్డ్ రికార్డుపై హర్షం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : రాష్ట్ర ఉప ఉఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ సారధ్యంలో పంచా యతీరాజ్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహించి ప్రపంచ రికార్డును సాధిం చడం పట్ల నియోజకవర్గ జనసేన కోఆర్డి నేటర్ దేరంగుల జగదీష్ హర్షం వ్యక్తం చేశా రు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లోపే ప్రపంచ రికార్డును సాధించడం అభినందనీయమన్నారు.

ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్ నందు విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలను అందించినట్లు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్.పి.శాంతి కళ పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు జమ్మలమడుగు కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్. పి. శాంతి కళ మాట్లాడుతూ సంవత్సరంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బండజోల్ మాత్రలను అంగన్వాడి, స్కూల్, కాలేజీలో నందు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.షమనాజ్, హెడ్ మాస్టర్ వేదవతి, ఉపాధ్యాయులు,మెడికల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం

విశాలాంధ్ర–బ్రహ్మంగారిమఠం : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలియజేస్తూ మంగళవారం ఉదయం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో సీతారాం ఏచూరి సంతాప సభ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బి.మఠం మండల కార్యదర్శి గోవింద్, మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్, రవణమ్మ, అజయ్, సిపిఎం మైదుకూరు మండల కమిటీ సభ్యులు గురవయ్య, నాయకులు రాహుల్, పోలయ్య, బాలయ్య, రమేష్, వాసు పాల్గొన్నారు.

మత్తు వదిలితేనే యువతకు భవిష్యత్ : కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: గంజాయి మత్తు వదలితేనే యువతకు మంచి భవిష్యత్ లభిస్తుందని మునిసిపల్ కమీషనర్ రాముడు పేర్కొన్నారు. పులివెందుల మునిసిపల్ కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నివారణ మనందరి బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు వదిలి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉజ్వల భవిష్యత్ కోసం పాటు పడేలా యువత లో మార్పు రావాలని, తద్వారా తల్లిదం డ్రులకు, విద్య అందించిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకుని వచ్చి దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్ స్పెక్టర్ మురళీ,మెప్మా సిఒ గంగులయ్య, సచివాల యం సిబ్బంది, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామ పంచాయతీల వారీగా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఇల్లు కూడా శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యం గా ఉంటారని మండల ప్రత్యేక అధికారి, నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాల యం నుండి మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి కలిసి పంచాయతీ కార్మికులతో సిబ్బందితో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నా రు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి, జాన్ కెనాడి పంచా యతీ కార్యదర్శులు, ప్రభాకర్ రావు, ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్, సుజన్ కుమార్, వెలుగు సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైద్య విద్యను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో వైద్య విద్యను ప్రోత్స హించాలని, అందులో మేధావు లుగా ఉన్న పేద విద్యార్థులు కూడ వైద్య విద్యను అభ్యసించే విధంగా ప్రతి పార్లమెంట్ నియోజక వర్గమునకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం 17మెడికల్ కాలేజీలను ఏర్పాటుచేసే విధంగా కళాశాలల నిర్మాణం చేపట్టడం జరిగిందని ప్రజాపక్షం పార్టీ ప్రెసిడెంట్ పుత్తా లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో తహ సీల్దాం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు వైద్య విద్య ప్రిన్సిపల్ కార్యదర్శి వారు మెడికల్ కౌన్సిల్ అనుమతించిన కాలేజీలను ఈ సంవత్సరం నుండే ప్రారంభించి రాయలసీమ వంటి కరువు, వెనుకబడిన ప్రాంతమునకు న్యాయం చేయాలని ప్రజా పక్షం పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబుళరెడ్డి, రామిరెడ్డి, సాంబ శివారెడ్డి, రాము, మల్లికార్జున రెడ్డి, మార్తల శ్రీనివాసుల రెడ్డి, వి.లక్ష్మి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆల్బండజోలు మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లె: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాయవరం ఆసుపత్రి పరిధిలోని పించా జిల్లా పరిషత్ ఉన్నత పఠశాలలో విద్యార్థులకు అవగాహ నా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అందరికి ఆల్బండాజోలు మాత్రలు. మింగించారు. కార్యక్రమంలో సూపెర్వైసోర్ ఎల్లమ్మ, ప్రకాష్‌నాయక్,ప్రేమలత,లత, సౌజన్య రాణి పాల్గొన్నారు.

పార్కింగ్... టెన్షన్...

- వాహనదారులకు పార్కింగ్ ప్రదేశాన్ని చూపుని అధికారులు.

- జరిమానాలు విధిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఎప్పుడు పరిష్కారం లభిస్తుందో అర్థం కాని పరిస్థితి. పార్కింగ్ ప్రదేశం చూపించకుండానే పోలీసులు వాహనదారులకు జరిమానాలు వేస్తుండడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. గతంలో చాలా మంది పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు తప్ప సమస్యలు మాత్రం తీర్చలేకపోయారు. దీనికితోడు పోలీసులే వాహన దారుల వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయంటూ జరిమానాలు విధిస్తున్నారు. జమ్మలమడుగు పట్టణంలో ట్రాఫిక్ సమస్య అత్యధికంగా పాత బస్టాండ్ నుండి సంజామల మోటు వరకు చాలా తీవ్రంగా ఉంటుంది. పాత బస్టాండ్ లో ఆర్టీసీ బస్సులతో పాటు తోపుడుబండ్ల సైతం రోడ్ల పైనే నిలిచి ఉంటాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతుంది. తహసిల్దార్, సబ్ రిజిస్టర్, పోలీస్ స్టేషన్ కు పనుల పై వస్తున్న వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చాలా మంది పోలీస్ స్టేషన్ కు వెళ్లే రహదారిలో వాహనాలు పెడుతుండడంతో పోలీసులు తమ వాహనాలకు అడ్డంగా ఉన్నాయంటూ వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారు. కార్యాలయాలకు వస్తున్నా వారికి పార్కింగ్ చూపించకుండా జరిమానాలు విధించడం సరైన పద్ధతి కాదని వాపోతున్నారు. అయితే తాహసిల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు వాహనాలు తమ కార్యాలయం లోపలికి రాకుండా ఏకంగా సరిహద్దులు నిర్ణయించుకుని బండలు పాతేశారు.

దీంతో పార్కింగ్ సమస్య మరింత జటిలంగా మారింది. ఉదయం 10 గంటల నుండి పాత బస్టాండ్ లో ఉన్న తాహసిల్దార్, సబ్ రిజిస్టర్, ట్రెజరీ, పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు అధికారులతో పాటు ప్రజలు కూడా తమ పనుల పై ఎక్కువగా వస్తుంటారు. వీరి కార్యాలయంలో ఎక్కడ పార్కింగ్ ప్రదేశం లేకపోవడంతో పోలీస్ స్టేషన్ వెళ్లేందుకు ఉన్న దారి పైన వాహనాలు నిలిపి ఉండడంతో పోలీసులు వాహనం ఫోటో తీసి జరిమానాలు విధిస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రోజు రోజుకు పట్టణంలో వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో ఇప్పటికైనా మున్సిపల్, ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పెరియార్ రామస్వామి ఆశయాలు కొనసాగిస్తాం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : సాంఘిక విప్లవకారుడు కుల మత నిర్మూలన కోసం సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన పెరియార్ ఏవి రామస్వామి ఆశయాలు కొనసాగించి సమాజాన్ని ముందుకు తీసుకు పోతామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. సంఘసంస్కర్త పెరియార్ ఏవి రామస్వామి 146వ జయంతి వేడుకలు సిపిఐ కార్యాల యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఇ.వి రామస్వామి తమిళనాడులోని ఈరోడ్ లో 1879 సెప్టెంబర్ 17న జన్మించారని చిన్నప్పటినుండి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకుని సాంఘిక అసమాన తలపై మూఢ నమ్మకాల పై అనేక పోరాటాలు చేశారని కొని యాడారు. సమాజంలో పాతు కుపోయిన సాంఘిక దురాచా రాలు, కుల వివక్ష వాటికి వ్యతి రేకంగా పోరాటం చేయాల న్నారు. పెరియార్ లాంటి గొప్ప మహనీయులు వారి ఆశయాలు వారి స్ఫూర్తితో పోరాటాన్ని ముందుకు సాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఐ నగర నాయకులు మల్లికార్జున, ఆర్ బాబు, నాగార్జున , గంగా సురేష్ , సంజీవ్ బుద్దిస్ట్ కల్చ రల్ సొసైటీ కుమారస్వామి, శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షులు శివ, నాయకులు తేజ అరుణ్ చంద్రలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ట్రాఫిక్ పోలీసు యస్ ఐ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, మాదకద్రవ్యాల ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి గోడపత్రాలు విడుదల చేశారు. ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్ మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల పై గోడపత్రాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడం అభినందనీయమన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు కొండయ్య యాదవ్ వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ అరుణ్ కుమార్ రెడ్డి బాలాజీ ఇంతియాజ్ నాగేంద్ర శివకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయున్ని సస్పెండ్ చెయ్యాలి: సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థిని విచక్షణా రహితంగా కొట్టిన ఉపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చెయ్యాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనువాసులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విద్యార్థి తండ్రి లియాఖాత్ అలీఖాన్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిపై అమానుషంగా దాడి చేసి గాయపరచిన ఉపాధ్యాయుడు రవిని తక్షణమే రవి పై కేసు నమోదుచేసి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.అనంతరం విద్యార్థి తండ్రి లియాఖాత్ అలీఖాన్ మాట్లాడుతూ ఇటీవలే కోవిడ్ బారిన పడి ఆరోగ్య సమస్యలతో బయటపడిన తన కుమారుడిపై అత్యంత కర్కశంగా దాడి చేసిన సదరు ఉపాధ్యాయుడిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇదే విషయమై మండల విద్యాశాఖ అధికారి పిల్లి నాగరాజు విద్యార్థి తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను విచారించి నివేదికలు తయారుచేసి జిల్లా అధికారులకు పంపినట్లు తెలిపారు.

ఉపాధ్యాయున్ని సస్పెండ్ చెయ్యాలి:ఏబీవీపీ: విద్యార్థిపై దాడి చేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు రవి కుమార్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఏబీవీపీ నాయకులు నాగిరెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో గాయపడిన విద్యార్థిని పరామర్శించి,దాడికి గల కారణాలను ఆడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారులను కలిసి నిష్పక్షపాతంగా విచారించి జిల్లా అధికారులకి నివేదికలు పంపాలన్నారు.

అల్బండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ నులి పురుగుల నిర్మూళన కార్యక్రమం సందర్భంగా స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు విధ్యార్థులకు అల్బండ జోల్ మాత్రలను జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.శశిభూషన్ వేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 19సంవత్సరాల పిల్లల్లో ఈ నులిపురుగుల సమస్య ఉంటుంది కావున సంవత్సరంనకు రెండు సార్లు అనగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బండజోల్ మాత్రలను అంగన్వాడి, స్కూల్స్, కాలేజీల నందు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సీఓ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం మరియు ఆశలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పళ్ళు, బెడ్లు పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లె: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా చుండుపల్లి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నాయకులు ,టిడిపి, జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రోగులకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజు ఉపాధ్యక్షుడు రెడ్డి రాజా చారి సుబ్బరాజు సత్యం నాయుడు, గోపాలరాజు సుబ్బరామ రాజు, క్రిష్ణ నాయక్ ఆసుపత్రి డాక్టర్ డాక్టర్ హసన్ వలి,తెలుగుదేశం నాయకులు శివ రానాయుడు, వెంకటరమణ, రామాంజి, రామయ్య జనసేన పార్టీ వీర మహిళ రెడ్డి రాణి రామ శ్రీనివాసులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-రాయచోటి : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలను చైతన్యవంతులను చేద్దాం ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని కమ్యూనిటీ ఆర్గనైజర్ కే.రామయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యం లో మంగళవారం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పి సి ఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా ముఖ్య అతిథిగా రామయ్య హాజరయ్యారు. సమావేశంలో పిసిఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి.స్వాతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఎయిడ్స్ వ్యాధి నివారణ కు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిఎస్ఎస్ సిబ్బంది, ఎస్.మెహ్రూన్ బీ, రిసోర్స్ పర్సన్, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీకి విందు

విశాలాంధ్ర -యర్రగుంట్ల: స్థానిక పురపాలిక పరిధిలోని కడప రోడ్డు సాయి నగర్ -2 ప్రాంత వినాయక ఉత్సవ కమిటీ శ్రేణులకు ఐదో వార్డు కౌన్సిలర్ , ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగ వెంకట్రామిరెడ్డి మంగళవారం విందు భోజనం ఏర్పాటు చేశారు. వినాయక చవితి పర్వదిన నేపథ్యంలో ఇక్కడ ఉత్సవా లు ఘనంగా జరిగాయి. స్వామివారి గ్రామోత్సవం ,నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. కార్యక్ర మాల విజయవంతానికి శ్రమించిన కమిటీ శ్రేణులను వెంకట్రా మిరెడ్డి విందు భోజనానికి ఆహ్వా నించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూల హర్షవర్ధన్ రెడ్డి ఆరవ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి తో పాటు కల్లూరు గంగాధర్ రెడ్డి, పెద్దిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రామ శేఖర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి , బొగ్గుల చెన్నారెడ్డి , జయ రామకృష్ణారెడ్డి, జగన్ రెడ్డి, కమిటీ శ్రేణులు పాల్గొన్నారు.

..మెరుగైన సేవలుందించాలి

(మొదటి పేజీ తరువాయి) టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకురాగా వాటన్నింటినీ పరిష్కరిస్తారని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు నిర్వ హించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుం చి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా దర్బార్ కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించు కోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచే కాక ఇత ర జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్ కు ప్రజలు పోటెత్తా రు. వారం దరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని అలీమా బాద్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగులు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.

పత్తి పంటలో తగిన జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర - మైలవరం : పత్తి లో అధి కంగా ఆశించే గులాబీ రంగు పురుగు ఉధృతిని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బాలకృష్ణ పరిశీలిం చి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. మంగళ వారం ఉదయం మండలంలోని పలు గ్రామాలలోని రైతులను కలిశారు. ఈ సందర్భంగా డీపీడీ పద్మాలత,ఎడిఏ సురేష్ కుమార్ రెడ్డి,ఏవో చంద్రశేఖర్ రెడ్డి మొదలగు వారు మండలం లోని దొమ్మరా నంద్యాల, వేపరాల, చిన్నకొమెర్ల, పెద్ద కొమెర్ల గ్రామాలలోని వివిధ పత్తి పంటలను పరిశీలించి గులాబీరంగు పురుగు తీవ్రతను గుర్తించి దానికి తగిన సూచనలైన ప్రొఫినోఫోస్ 2.ఎమ్ యల్ /లీటర్ లేదా దయోడివకార్బ్ 1.5జి యల్ /లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని సూచించారు. కలుపు మొక్కలైన తుత్తూరు బెండ, ఒయ్యారిభామ వాటిని ప్రధా నంగా పొలంలో లేకుండా చూసుకోవాలని రైతులకు తెలిపారు.

6 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రా నికి సమీపంలోని చెరువుకిందపల్లె హరిజన వాడ కు చెందిన ఏపూరి రవి తో పాటు వారి కుమారుడిని అదే గ్రామానికి చెందిన తో పాటు 6 మంది కొట్టి రక్తపు గాయాలు చేసినట్లు ఏపూరి రవి ఫిర్యాదు మేరకు 6 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు వివరాల్లో కెళ్తే వారి ఇంటి నుండి వచ్చే మురికి నీరు వీరి ఇంటి వైపు వస్తుందని పరస్పరం గొడవ చేసుకున్నట్లు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూళన మండలి మరియు వై.యస్.ఆర్ కడప జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్-2024 అవగాహన కార్యక్రమం ను వైఐఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు మీకు తెలుసా-హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ నాగార్జున రెడ్డి అధ్యాపక సిబ్బంది సునంద, సుశీలమ్మ, సౌజన్య, లక్ష్మీదేవి, ప్రభాకర్, గంగాధర్, గురువయ్య మరియు విధ్యార్థులు పాల్గొన్నారు. చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్‌కుమార్ మాట్లా డుతూ హెచ్ఐవి మరియు లైంగికం గా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమచా రాన్ని అందించేం దుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలల పాటు(ఆగస్టు 12 నుండి అక్టోబర్ 11వ తేది వరకు) న్యాకో నేతృత్వంలో మీకు తెలుసా రాష్ట్ర స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని తెలియజేశారు. హెచ్ఐవి/ ఎయిడ్స్, ప్రసార మార్గాలు, హెచ్ఐవి చట్టం 2017, 1097 టోల్ ఫ్రీ నంబర్, టిబిపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పుల్లయ్య, ప్రతిమ, భాగ్య, ఉమా మహేశ్వరి, సునీత పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజక వర్గ పరిధిధిలోని పులివెందుల, లింగాల, తొండూరు గ్రామంలో మంగళవారం నులిపురుగుల నివారణ మా త్రలు పంపిణీ చేశారు. మాత్రల వినియోగం ఫలితాలు తదితర అంశాలను ఆయా పీహెచ్‌సీ పరిధిలోని వైద్య సిబ్బంది, వైద్యులు వివరించారు. 1నుంచి19 సంవత్స రాల వయసు వారికి ఈ మాత్రలను అందిస్తామని వైద్యులు తెలిపారు.

పులివెందులలో: పులివెందుల పట్టణం అంబకపల్లె వెళ్లే మార్గంలోని అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను తినిపించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలత, సూపర్‌వైజర్ నాగేశ్వరి,ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో: మండల పరిధిలోని ఐటిఐ, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశా లల్లో మంగళవారం ఆల్‌బెండల్ మాత్రలు పంపిణీ చేశా రు. 4160 మందికి 4079 మందికి మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు.

తొండూరులో: తొండూరు మండల పరిధిలోని సంతకొవ్వూరు పీహెచ్‌సీ పరిధిలోని పాఠశాలల్లో మంగళవారం 1నుంచి19సంవత్సరాల వయసులో వారికి నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరిం చుకుని ఈ కార్యక్రమం చేపట్టారు.

... వారంలోపు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఫ్రీ హోల్డ్ తర్వాత అవి అమ్మారా, గిఫ్ట్ కింద ఇచ్చారా, థర్డ్ పార్టీ తీసుకున్నారా, సదరు భూమి సాగులో ఉందా, అనుభవంలో ఎవరున్నారు తదితరాలలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫా ర్మా ప్రకారం నివేదికను పక్కాగా రూపొం దించాలన్నారు. ఇందులో ఎలాంటి పొరపాట్ల కు తావు ఇవ్వరాదని సూచించారు. పెండింగ్ అసై న్మెంట్ భూముల పరిశీలన కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భం గా ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలనకు వివిధ అంశాలలో తీసుకోవా ల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి, ఆర్డిఓ రంగస్వామి, తాసిల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ వేడుకల్లో...

(మొదటి పేజీ తరువాయి) బీసీ వెల్ఫేర్ అధికారి భారత్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా.. ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తా వించడం.. సమంజసమైన దన్నారు. కార్యక్ర మంలో బి.మఠం ప్రధానాచార్యులు గోవింద స్వామి, విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధులు రమణాచారి, నారాయణమ్మ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ పాల్గొని ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం సంధర్భంగా ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిర కార్యక్ర మంలో 64మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ, ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయంలోకి ప్రవేశించాలి, సామాజిక బాధ్యత తో ప్రవర్తించాలని తెలియ జేశారు. బీజేవైఎం జిల్లా సెక్రట రీ పుధ్వి నారాయణ మాట్లా డుతూ కార్య క్రమంలో మొదట గా రక్తదాన శిబిరాన్ని నాతోనే ప్రారంభిస్తా రని ఆయన రక్తదా నం చేసి శిబిరాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ పర్లపాడు గౌరీశంకర్, రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా పార్లమెంటరీ ఇంచార్జ్ బొమ్మన సుబ్బరాయుడు, టౌన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవిశంకర్, రాష్ట్ర ఈబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గురుప్రసాద్, కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ రామస్వామి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ప్రొద్దుటూరు: సాంఘీక విప్లవ కారుడు, ద్రావిడ వీరుడు పెరియార్ ఇవి రామస్వామి జయంతి సందర్భంగా పట్టణం లోని హోమస్ పేటలోని సృజన కార్యాల యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగ ళవారం సాయంత్రం పెరియార్ ను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం పల్లవోలు రమణ, ప్రగతి శీల కార్మిక సంఘం నాయకులు సృజన శ్రీను, విరసం వరలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మ, హరిత, మాల మహానాడు మురళీ, డాక్టర్ తెలుగు దస్తగిరి, ప్రసన్న, బోధిక్, శన్ను, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధికి పెద్దపీట వేయాలి

నారా లోకేష్‌ను కోరిన సుగవాసి

విశాలాంధ్ర - రాజంపేట: రాజం పేట నియో జకవర్గ అభివృద్ధికి బాటలు వెయ్యాలని టిడిపి నియోజకవర్గ ఇన్చా ర్జ్ సుగవాసి బాల సుబ్రమణ్యం విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కోరారు. అమరా వతిలో జరిగిన అసెంబ్లీ ఇన్చార్జిల సమావే శంలో పాల్గొన్నారు. అనం తరం నియోజక వర్గంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలను, పరిస్థితులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. సీఎం చం ద్రబాబు, యువ మంత్రి లోకేష్ అన్నీ సావధా నంగావిని ప్రభుత్వపరంగా తీసుకో బోయే చర్యలు త్వరలో ప్రారంభం కానున్న ట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

'తల్లి పేరుతో ఒక చెట్టు' ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

విశాలాంధ్ర - ఖాజీపేట : దేశవ్యాప్తంగా తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు దుంపలగట్టు, పాటిమీద పల్లె టోల్ ప్లాజా వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నేషనల్ హైవే పిడి అశోక్ కుమార్, ప్రాజెక్ట్ హెడ్ మదన్మోహన్, మెయింటెనెన్స్ మేనేజర్ గౌరీ నాయుడు, ఆపరేషన్ మేనేజర్ అరుణ్ రాజ్, టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి నాయుడు, రూట్ మేనేజర్ నరేశ్వర్ రెడ్డి, బీరం శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

విశాలాంధ్ర-మదనపల్లె: విజయవాడ వరద బాధితులకు మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ తరుపున రూ.2 లక్షల 116 చెక్కు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అందజేసినట్లు మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. రెడ్డీ సాహెబ్, బెల్లం శ్రీనివాసులు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ, కార్యదర్శి ఎస్.రెడ్డీ సాహెబ్, సభ్యులు శ్రీనివాసులు, నారాయణ, రమణ, మల్లికార్జున, పి.వి.రమణ,సభ్యులు పాల్గొన్నారు.

భార్యపై భర్త హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె :భార్యపై భర్త కత్తితో పొడిచిన హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మంగళవారం మదనపల్లెలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు వివరా లిలా వున్నాయి. మదనపల్లె పుంగనూరు రోడ్డు లోని భజనకొండలో కాపురం ఉంటున్న ఆటో డ్రైవర్ ఉదయ్ కుమార్ అదే వీధిలో ఉంటున్న ని పల్లవి 23ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆటో నడుపుతూ వచ్చే ఆదాయంతో పూటుగా మద్యం తాగి రోజు ఇంటికి వస్తున్నాడంతో భార్య భర్తను మందలించింది. తాను టైలర్ పని చేసి పిల్లల్ని పోషిస్తున్నానని చెప్పడంతో ఆగ్రహించిన భర్త ఉదయ్ కుమార్ తన భార్య పల్లవిని టైలరింగ్ కత్తెరతో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధ్యతరాలని కుటుంబీకులు హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. దీంతో పల్లవికి ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సాంఘిక విప్లవ యోధుడు పెరియార్

విశాలాంధ్ర-మదనపల్లె: దక్షిణ భారతదేశంలో తొలి సాంఘిక సంఘసంస్కర్తగా దురాచార సాంఘిక అరాచకత్వాలను రూపుమాపిన ద్రవిడ పెద్దమనిషి తంద్రైపెరియార్ అని బహు జన సేన ఆధ్వర్యంలో 145వ జయంతి కార్య క్రమంలో ఉద్ఘాటించిన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు రాఘవేంద్ర యాదవ్, రూపక నాయక్ కొమ్ము హరిబాబు, సొట్ట రెడ్డి శేఖర్, నవీన్, మెట్రో హరి, హెల్పింగ్ మైండ్స్ అబూబకర్,శేని, యశ్వంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మనిషి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి..ఎంపీడీవో వెంకటరమణ

విశాలాంధ్ర - ఖాజీపేట : మండలంలో స్వచ్ఛత సేవ పక్షోత్సవాలను ఎంపీడీఓ వెంకటరమణ, మేజర్ పంచాయితీ సెక్రటరీ ఎం.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ప్రతి మనిషి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దీంతో పాటు ఇంటి పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా అధికారులతో పాటు బాలురు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో బస్టాండు కూడలి వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. అనంతరం మండల అధికారులు, విద్యార్థులతో పంచాయితీ సెక్రటరీ-2 తులసీకుమార్ రెడ్డి ప్రతిజ్ఞ - చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నాగసర్వలత, సత్య నాగరాజు, ఎం.ఆర్.సిలు. ఈవో పీఆర్డీ, ఉపాధి సిబ్బంది, వీఆర్వోలు రాజశేఖర్ రెడ్డి, గంగులయ్య, సచివాలయం సిబ్బంది కిరణ్ కుమార్, హేమలత, జేఎల్ఎమ్, గంగాధర్, అశోక్, ఆరోగ్య విస్తరణాధికారి నాగభూషణం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ : రాటాల రామయ్య

విశాలాంధ్ర-సిద్దవటం : విజయవాడ నగరంలో ఇటీవల వచ్చిన బుడమేరు వరదలో చాలా కుటుంబాలు సర్వం కోల్పోయాయని సిద్దవటం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు.సోమవారం విజయవాడలోని కండ్రిక గ్రామంలో ఆయన పర్యటించి వరద బాధితులను పరామర్శించి 250 కుటుంబాలకు దుప్పట్లను అందజేశామన్నారు.

స్వచ్ఛత హై కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర- సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దోటం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే మంగళవారం స్వచ్ఛత హై కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్, బ్రాహ్మణ వీధి దిగువ పేటలో విద్యార్థులచే స్వచ్ఛ త హై కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు తహసిల్దార్ మురాద్వాలీ హెడ్మాస్టర్ శ్రీరాములు పంచాయితీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి డిజిటల్ అసిస్టెంట్ డేవిడ్ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతి గ్రామం పచ్చదనంతో ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు పరిశు భ్రంగా పెట్టుకోవాలని స్వచ్ఛత హై కార్యక్రమం నిర్వహించాలని మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

ఢిల్లీ కొత్త సీఎం ఆతిశీ ఒకప్పుడు మదనపల్లె రిషి వ్యాలీ టీచర్

విశాలాంధ్ర-మదనపల్లె:ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ఆతిశిని నియ మిస్తూ ఆప్ శాసన సభాపక్షం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానిం చిందని ఆ పార్టీ నాయకుడు గోపాల్ రాయ్ మంగళవారం మీడి యాకు తెలిపారు.మంగళవారం నిర్వహించిన ఆప్ శాసనసభాపక్ష సమావేశంలో కేజ్రీవాల్ స్వయంగా ఆతిశి పేరును ప్రతిపాదిం చారు. దీనికి మిగతా నాయకులు అంగీకారం తెలిపారు. ఆతిశి ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీలో, ఆ పార్టీ నేతృత్వంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన నేత.కేజ్రీవాల్ మంత్రివర్గంలో ఆమె ఆర్థిక, విద్య, రెవెన్యూ, పబ్లిక్ వర్క్స్ వంటి కీలక శాఖల బాధ్యతలు చూశారు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతున్న ఆతిశి ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలంలోని రిషి వ్యాలీ స్కూల్‌లో కొన్నాళ్లపాటు పిల్లలకు పాఠాలు చెప్పారు. కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్ సహా ఆతిశి, గోపాల్ రాయ్, కైలాష్ గహ్లోట్ పేర్లు ముఖ్యమంత్రి పదవికి పరి శీలనలో ఉన్నాయని ప్రచారమైంది. ఇప్పుడు ఆప్ శాసన సభాపక్షం ఆతిశిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగేవరకూ ఆమె ఆ పదవిలో కొనసాగుతారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన పుడు పాలన బాధ్యతలు ఆతిశినే చూశా రు. కేజ్రీవాల్‌కు ఆతిశి పనితీరుపై విశ్వాసం ఉందని పార్టీ వర్గాలు చెప్తాయి.

సలహాదారు నుంచి సీఎం దాకా.. ఆతిశి?

2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ గెలిచాక కేజ్రీవాల్ మంత్రిమండలిలో మహి ళలు ఎవరికీ చోటు దక్క లేదు. ఆ ఎన్నికలలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గానూ ఆప్ 62 సీట్లు గెలుచుకుంది. వీరిలో 8మంది మహిళలు ఉన్నారు. కానీ మంత్రి మండలిలోకి వారిలో ఏ ఒక్కరినీ తీసుకోలేదు. అప్పట్లో ఆతిశికి మంత్రిపదవి దక్కకపోవ డంపై కొంతమంది పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తంచేశారు. అయితే కాలక్రమంలో ఢిల్లీ రాజకీయాలు మారాయి.మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా మనిష్ సిసోదియా, సంజయ్ సింగ్ జైలుకు వెళ్లడంతో పార్టీ వ్యవహారాల నుంచి ప్రభుత్వ వ్యవహారాల వరకు బాధ్యతలన్నీ ఆతిశి చూసుకున్నారు. ఆతిశి తొలిసారి 2023లో మంత్రి అయ్యారు. ఆమెకు విద్యాశాఖ కేటాయించారు.ఉఅనంతరం సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో ఆమె హిస్టరీలో డిగ్రీ చేశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు.

ఆంధ్రప్రదేశ్‌తో అనుబంధం :ఆ తరువాత కొన్నాళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె సమీపంలో ఉన్న రిషివ్యాలీ స్కూల్‌లో పిల్లలకు పాఠాలు బోధించారు.భోపాల్‌లో అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తున్న సమయంలో ఆమెకు ఆమ్ ఆద్మీ పార్టీతో, ప్రశాంత్‌భూషణ్‌తోనూ పరిచయం ఏర్పడింది. ఆతిశి 2013లో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.

దీర్ఘకాలిక పోరాటాలు ద్వారానే సమస్యలు పరిష్కారం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి మదనపల్లె లో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లిం చాలని కోరుతూ గత 15 రోజులుగా జరుగుతున్న ఆందోళనలు మంగళవారం సూపరింటెండెంట్ తో చర్చలు జరిపి సూపరింటె డెంట్ హామీతో తాత్కాలికంగా నిరసనలు వాయిదా వేశామన్నారు. సెప్టెంబరు ఆఖరి లోపు జీతాలు జమ కాకపోతే మలిదశ పోరాటాలు కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప ఏఐటీయూసీ మదనపల్లె పట్టణ కార్యదర్శి తిరుమల తెలిపారు. మంగళవారం ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ సూపరింటెండెంట్ తో ఏఐటీయూసీ నాయకులు, ఆప్కాస్ సిబ్బంది చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లె పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా కమిటీ సభ్యులు దేవా, జ్ఞానశేఖర్, అమరావతి, జమీల్, అప్సానా, తులసి, మృదుల రేవతి పాల్గొన్నారు.

స్వేచ్ఛ హితసేవ ర్యాలీ

విశాలాంధ్ర-గుర్రంకొండ : స్వేచ్ఛ సేవ ర్యాలీని మంగళవారం జడ్పీ హైస్కూల్ నుంచి స్థానిక బస్టాండ్ వరకు నిర్వహించారు రాష్ట్ర ప్రభు త్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని పరిసరాల పరిశుభ్రత పై సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశాలు అందడంతో అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపిటిసి ఎజాజ్ అహ్మద్ మాజీ సర్పంచ్ నాయన జగదీష్ ఖదీర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూపరిడెంట్ నాగ శివారెడ్డి అధికారులు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు అహమద్ ఎంపిక

విశాలాంధ్ర-నందలూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగ గా ఎస్ జీ ఎఫ్ అండర్ 19 విభా గంలో క్యారమ్స్ పోటీల్లో నంద లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థి అహమ్మద్ ఉమ్మడి కడపజిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపి కైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ క్రిష్ణయ్య,అసిస్టెంట్ హెడ్ మాస్టర్ షేక్ రౌఫ్ బాష తెలిపారు. ఇటీవల కడప బాలికల జూనియర్ కాలేజీ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అహమద్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కడపజిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు.

సాంఘిక విప్లవ యోధుడు తంద్రై పెరియార్

విశాలాంధ్ర - పీలేరు : తంద్రై పెరియార్ రామస్వామి నాయ కర్ 145 వ జయంతిని పుర స్కరించుకొని నేడు పీలేరులో భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయంలో బాస్ నాయ కులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, పల్లె పోగు హరినాథ, వంగిమల్ల గురునాథ, ముల్లంగి గురవయ్య, హరీష్, సుబ్రహ్మణ్యం, హరి పాల్గొన్నారు.

ఉద్యమంలా సాగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

పీలేరు క్రాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ, మానవహారం

విశాలాంధ్ర- పీలేరు: సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం నిర్వహి ంచారు. అందులో భాగంగా పీలేరు పట్టణంలో మంగళవారం ఈవో గురు మోహన్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాల యం నుండి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు విజి నటరాజన్, ఎన్.సి.సి అధికారులు మురళి(ప్రభుత్వ ఉన్నత పాఠశాల), జయపాల్ రెడ్డి(జడ్పీ ఉన్నత ప్రధాన పాఠ శాల), వెంకటరమణ(కోటపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల), పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, పురం రామ్మూర్తి, అమర్నాథరెడ్డి, పోలిశెట్టి సూరి, వసంతాల రాజా పాల్గొన్నారు.

స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాల యము నుండి సుమారు 500 మందితో ర్యాలీగా మైదుకూరు శ్రీకృష్ణదేవరాయులు కూడలి నుండి పొట్టిశ్రీరాములు సర్కిల్ మీదుగా మైదుకూరు పట్టణంలో ప్రధాన రోడ్లలో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీకృష్ణదేవరాయులు సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టా సుధాకర్ యాదవ్, శాసనసభ్యులు, పుట్టా మహేశ్ యాదవ్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు, మండల తహశీల్దారు వి. రాజసింహా నరేంద్ర మరియు పి. లక్ష్మీదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందులో రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ టి. యమ్. పద్మాలత, సచివాలయ సిబ్బంది, ఐ. సి. డి. యస్. సిబ్బంది మునిసిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతదేశ ప్రధానిగా మూడవ సారి భాద్యతలు చేపట్టిన మోడీ ప్రపంచ శక్తిగా భారత్ ను తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల ఆశీస్సులు ముక్కోటి దేవతల దీవెనలు మెండుగా ఉండాలని బిజెపి సీనియర్ నాయకులు గడ్డం చంగల్ రాజు అద్వర్యంలో అర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా ఆర్ ఎస్ గొయెంక బస్ షెల్టర్ దగ్గర బిజెపి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తోట శ్రీనివాసులు, వాక్చర్ల సుబ్బారావు,పి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కాపాడుదాం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: చిన్న పిల్లల ఆరోగ్యాలను దెబ్బ తీస్తున్న నులి పురుగులను సమూలంగా నిర్మూలించి పిల్లల ఆరోగ్యాలను కాపాడుదామని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా డాక్టర్ల అద్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని చిన్న పిల్లలకు అల్బండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రలను నోట్లో వేసి తినిపించారు. హెచ్ఎంఎం హైస్కూల్,ఎస్ ఉప్పరపల్లి ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేసి పిల్లల ఆరోగ్యం పై అవగాహన కల్పించామని హెల్త్ సూపర్వైజర్ బాలకృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారిణి డాక్టర్ ఉషశ్రీ, స్థానిక డాక్టర్లు రమేష్, అయేషా, ఎఎన్ఎం,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పుట్టినరోజున రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ బిజెపి కార్యాలయంలో మైదుకూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ప్రముఖ పారిశ్రామికవేత్త మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలుఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించి మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ మైదుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కరిముల్లా, ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ దిలీప్ వారు బ్లడ్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి రవి కళ్యాణ్, ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ భాష ఆనంద్ రెడ్డి మహేష్ కౌన్సిలర్ ప్రసాద్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు చారిటబుల్ ట్రస్ట్ సమాజ సేవకులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

వైసీపీ కార్యకర్తలకు పార్టీ అండ : ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గ వైసిపి కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి , కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వైసిపి కార్యకర్తలు, ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి వైసీపీ కార్యకర్తల పై దాడులు నిర్వహిస్తుందని అన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ఇలాంటి దాడులు చేయడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంత్ రెడ్డి, గౌస్ లాజం, మున్సిపల్ వైస్ చైర్మన్ వంగదొడ్డి సింగరయ్య, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి - ఎస్పీ

విశాలాంధ్ర-కడప :"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. మిలాడినబి సందర్బంగా సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చుని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమాకాంత్, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

సీఐ బి.నాగార్జునను ప్రశంసించిన ఇన్చార్జి డీఎస్పీ

విశాలాంధ్ర -కడప : కడప నగరం నకాష్ ప్రాంతానికి చెందిన మహిళ షేక్ రిజ్వాన్ వైఫ్ ఆఫ్ షేక్ మహమ్మద్ అల్తాఫ్ ఆరోగ్యం సరిగా లేక కడప నగరంలోని ఎంఎం హాస్పిటల్లో చికిత్స పొంది తిరుగు ప్రయాణంలో ఆటోలో ఎక్కి తన ఇంటి వద్ద దిగి ఇంట్లోకి పోయి చూసుకోగా తన పర్స్ ఆటోలో పోయినట్టు గుర్తించి కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చి సదరు మహిళ ఆటోలో పర్సు పోగొట్టుకొన్నట్లు పర్స్ లో ఒక తులం బంగారు నల్లపూసల దండ, రెండు బంగారు చెవి సైడ్ పోగులు, 2620 రూపాయలు నగదు, ఒక యూనియన్ బ్యాంక్ ఎటిఎం కార్డు ఉన్నవని ఫిర్యాదు చేయగా కడప టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. నాగార్జున సదరు విషయాన్ని కడప ఇన్చార్జ్ డిఎస్పి కి ఎస్. రమాకాంత్ కి తెలియపరచగా డి.ఎస్ పి విఆర్ఓ టూ టౌన్ ఇన్స్పెక్టర్ తన సిబ్బంది, తోటి కడప నగరం నకాష్ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించగా పై మహిళ ప్రయాణించిన ఆటో ఏపీ04 టిటి 4560ను గుర్తించారు. ఆటో తిప్పుతూ కడప ఓల్డ్ రిమ్స్ వద్దకు కడప నగరం జై పద్మ టవర్స్ ప్లాట్ నెంబర్ 211 కి చెందిన భువనగిరి అమృతవల్లి వైఫ్ఆఫ్ లేట్ డివి. సుబ్బారెడ్డి అను మహిళ ఆటోలో ప్రయాణించుటకు ఆటో ఆపగా సదరు మహిళ ఆటో ఎక్కువ సమయంలో ఆటోలో పర్సు పడి ఉండటం గమనించారు. విషయాన్ని ఆటోవాలాకి తెలిపి ఇద్దరు కలిసి సదర పర్సును కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఎవరైనా పర్సు పోగొట్టుకున్న వారు వస్తే వారికి ఈ పర్సును ఇవ్వండి అని కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మహిళ అంకితభావంతో ప్రవర్తించి అప్పగించాడు. అంతటా విషయం తెలిసి కడప టూ టౌన్ ఇన్స్పెక్టర్ కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కడప టు టౌన్ పోలీస్ స్టేషన్ కి పర్స్ తెప్పించి పోగొట్టుకున్న మహిళలకు అప్పగించడం అయినది.

గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవలు చేపట్టాలి : ఎంపిడిఓ శ్రీనువాసులు

విశాలాంధ్ర-గాలివీడు: దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ను ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్ను విజయవంతం చేయాలని ఎంపిడిఓ శ్రీనువాసులు,స్పెషల్ ఆఫీసర్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలో స్వచ్ఛతా హీ సేవలు పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషన్ రెడ్డి,డిప్యూటీ తాసీల్దార్, ఎంఈఓ2 శ్రీనువాసులు,తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు పురుగు మందుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండలానికి సంబంధించిన ఎరువులు, పురుగు మందులు షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువులు,పురుగుమందుల విక్రయం పై రిజిస్టరు,రికార్డ్స్ పరిశీలించి నాణ్యత పరీక్ష నిమిత్తం పురుగు మందు శాంపిల్ ను సేకరించి నాణ్యత పరీక్ష కేంద్రం కు పంపడం జరిగింది. తదుపరి మడ కల వారిపల్లికి చెందిన పొలాన్ని సాగు చేస్తున్న షేక్ అబ్దుల్ సత్తార్ వరి పొలాన్ని సందర్శించడం జరిగింది. ఈయన తన ఇద్దరు సోదరులతో కలిపి ఉత్తమ యాజమాన్య పద్ధతులతో 5 ఎకరాలలో ఆదర్శ వ్యవసాయము చేస్తున్నారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరిస్తున్నారు. డ్రం సీడర్ వరి, లైన్ సొయింగ్, డైరెక్ట్ సోయింగ్ వంటి వినూత్న పద్ధతులలో వరి సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గించి నికర ఆదాయం పెంచు కుంటున్నారు సంబంధిత గోపవరం రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు (వ్యవసాయ విస్తరణ అధికారి) ఏ. విజయ్ కుమార్,మండల వ్యవసాయధికారి జి.రామ కృష్ణయ్య ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు సూచనలూ అందిస్తున్నారు. కావున ప్రతి రైతు యాజమాన్య పద్ధతులు ఆచరించాలన్నారు.

ఉన్నత విద్యలో నైపుణ్యాలపై రెండు రోజుల కార్యశాల

పోస్టర్ ను ఆవిష్కరించిన వైవియు వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఉన్నత విద్యలో నైపుణ్యం-ఆధారిత పాఠ్యాంశాలపై రెండు రోజుల జాతీయ వర్క్షాప్: ప్రయోజనాలు, వ్యూహాలు- సవాళు అనే అంశంపై యోగివేమన విశ్వద్యాలయం లో ఈనెల 26 ,27 తేదీలలో నిర్వహించే వర్క్ షాప్ పోస్టర్లను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె కృష్ణారెడ్డి , కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి ఆవిష్కరించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) తిరుపతిప్రొఫెసర్ తమిడ సునీల్ కుమార్ కీలక ఉపన్యాసం చేయనున్నారని తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర అమర్ కంటక్ ఐజిఎన్టియు ప్రొఫెసర్ ప్రొ.ఎం.టి.వి. నాగరాజు, మేఘాలయ రాష్ట్రంలోని షిల్లాంగ్ ఎన్ఈహెచ్యు ప్రొఫెసర్ ఎన్. అమరేశ్వర్ రెడ్డి,వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎస్.ఎం. ఫరూక్, ఢిల్లీ ఎన్సీఈఆర్టీ సహ ఆచార్యులు డా.ఎం.లక్ష్మీ నరసింహ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉపకులపతి సూచించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్లుడాక్టర్ కె.లలిత,(సైకాలజీ విభాగం) డాక్టర్ ఎ.ఎస్. పి.సరిత (వ్యాపార నిర్వహణ విభాగం), డాక్టర్ ఎ.ఎస్. ఎస్.సునీత, (అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం) పాల్గొన్నారు. ఆసక్తి గల అధ్యాపకులు విద్యార్థులు ఈ నెంబర్లను సంప్రదించాలని(8309276615,8106604789,8639648721)కోరారు.

స్వచ్ఛ తాహీ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రైల్వేకోడూరు:స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు తెలుగు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉల్లగట్టుపోడు గ్రామపంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో ఎమ్మెల్యే మొక్కలు నాటి నీళ్లు పోశారు. మండలంలో స్వేచ్ఛ తాహీ సేవా కార్యక్రమాలు ఓ విప్లవంలా కొనసాగాయి. కోడూరు టౌన్ లో మానవహారం, ర్యాలీలు, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జాషువా, అర్బన్ సిఐ కె హెమసుందర్ రావు,ఎస్ఐ నవీన్ బాబు,రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు,ఎస్ఐ మహేష్ నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,హౌసింగ్ ఎఇ కలమల మురళి,ఇఓ ప్రసాద్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, సీనియర్ అసిస్టెంట్ ముప్పాల సుధీర్ కుమార్ రాజు,ఏఓ సుధాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ వైవి సుబ్రమణ్యం, ట్రాన్స్ కో ఎఇ యోగానంద్, సచివాలయ సెక్రటరీలు గంగయ్య,అనిత మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్,బత్తిన ఆనంద్ యాదవ్, హ్యూమన్ రైట్స్ స్టేట్ నాయకులు అంకిపల్లె భువనేశ్వర్,పోలీసులు రాజేంద్ర, కాటమయ్య, పుష్పరాజ్,బాబురెడ్డి, బాలాజీ,శంకరయ్య, సుధాకర్ రాజు,అనిల్ కుమార్, సుమన్,గిరి పాల్గొన్నారు.

అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఎంపీ మహేష్

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం విశ్వనాథ పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ప్రారంభించారు. విశ్వనాథపురం టిడిపి నాయకులు జగన్ రెడ్డి కార్తిక్ రెడ్డి టిడిపి నాయకులు అనుచరులు పెద్ద ఎత్తున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు ఘనంగా స్వాగతం పలికారు . పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వీధులను శుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మీకు కేటాయించిన ప్రాంతాల వీధిలో శుభ్రంగా ఎప్పటికప్పుడు ఉంచాలని మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్ శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మార్నింగ్ విసిట్‌లో భాగంగా 15వ డివిజన్ ఫరీదా నగర్ ప్రాంతాలను శానిటేషన్ విభాగ అధికారులతో మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి సందర్శించారు. ఫరీదా నగర్ నందు డి-సిల్టింగ్ మిషన్ ద్వారా కాలువలలో ఉన్న వ్యర్థాలను తొలగించే పనులను పరిశీలించారు. మురికిన కాలువలను దోమల నివారణ కోసం స్ప్రేయింగ్ చేయాలని మరియు నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని అధికారులకు ఆదేశించారు. పెద్ద కాలువల్లో ఉన్న సిల్ట్‌ను తక్షణమే తొలగించడానికి ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య విభాగ అధికారులకు ఆదేశించారు. పైప్ లైన్ లీకేజీ రిజిస్టర్ పనులను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. లీకేజీని తక్షణమే రిజిస్టర్ చేసి, ప్రాంత ప్రజలకు నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివి మెడికల్ సీట్ సాధించిన ఉమ్మజైబా

విశాలాంధ్ర-గుర్రంకొండ : తమ విద్యార్థులకు తల్లిదండ్రులు అనేక లక్షలు ఖర్చుపెట్టి ఉన్నత మైన కళాశాలలో చదువు కొనసాగిస్తారు. అయితే గుర్రంకొండ చెందిన ఉమా జైబ తమ ప్రతిభను ప్రభుత్వ పాఠశాలలో చదివి అందరికీ ఆశ్చర్యకరమైన విషయాన్ని తెలియ పరిచింది. గుర్రంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి చదివిన ఉమా జైబా రాష్ట్రస్థాయి లో జరిగిన నీట్ పరీక్షల్లో అత్యున్నత మైన మార్కులు సాధించి హెల్త్ యూనివర్సిటీ సీట్లు కేటాయింపులో ఎస్వీ యూని వర్సిటీ తిరుపతి మెడికల్ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం రావడంతో గుర్రంకొండ చెందిన పెద్దలు మరియు కళాశాల అధ్యాపకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. కళాశాలకు ఉమాజైబ తండ్రిని పిలిపించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ పెద్దమండెం తహసిల్దార్ సయీద్ అహ్మద్, ఎంఈఓ సురేంద్రబాబు, మాజీ డైట్ లెక్చరర్ షఫీ ఉల్లా ఖాన్, రోజా రాణి ,సుధాకర్ రెడ్డి, రమాదేవి, ఎండి జమీర్, జాకీర్ ,సురేష్, ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ఒంటిమిట్ట మండలం ఎంపీడీవో రెడ్డయ్య ఈవో ఆర్ డి కుమార రంగయ్య లు పిలుపునిచ్చారు. ఒంటిమిట్టలో మంగళవారం స్వచ్ఛత హీ సేవల భాగంగా ర్యాలీ మానవహారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తం గా ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత హీ సేవలు జరుగుతా యన్నారు. 18 తేదీన మొక్కలు నాటడం 19న ఇంటింటి ప్రచారాలు నిర్వహించడం 20న సాంస్కృతి కార్యక్రమాలు 21 న క్విజ్ పోటీలు వ్యాసరచన పోటీలు 24న గ్రామసభలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట హైస్కూల్ విద్యార్థులు పంచాయతీ సిబ్బంది సంస్థలు డ్వాక్రా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించాలి

వైద్య మంత్రి సత్యకుమార్‌ది బాధ్యతారాహిత్యం: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : పులివెందులలో పరంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 2024 - 25 సంవత్సరానికి అడ్మిషన్లు చేసేందుకు ఆన్లైన్ దరఖాస్తు సవరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్ఎంసికి నేషనల్ మెడికల్ కమిషన్ కు రాసిన ఉత్తరం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని దీనివల్ల విద్యార్థులు నష్టపోతారని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని అడ్మిషన్లు నిర్వహించకపోతే ఆందోళన తప్పదని మంగళ వారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. గత ప్రభుత్వంలో నూతనంగా ఏర్పాటైన మెడికల్ కాలేజీల లో నిర్మాణాలు పూర్తయిన పులివెందుల పాడేరు కాలేజీలలో ఆన్లైన్ అడ్మిషన్లు అనుమతించాలని గత విద్య సంవత్సరమే ఎన్ ఎం సి ని కోరినప్పటికీ సాంకేతిక కారణాలవల్ల తిరస్కరించడం వల్ల అనేకమంది విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారన్నారు. ఈ విద్యా సంవత్సరం ఎన్ఎంసినే పులివెందుల మెడికల్ కళాశాలకు 50 అడ్మిషన్లు కేటాయిస్తూ చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరం రాయడం రాజకీయ కక్ష సాధించానని వారు ఆరోపించారు. సీట్ల కేటాయింపు, అడ్మిషన్ల పై మాట్లాడుతుంటే వైద్య మంత్రి సత్య కుమార్ గతం గురించి గత ప్రభుత్వం గురించి మాట్లాడడం బాధ్యత రాహిత్యం అన్నారు. ప్రభుత్వ రంగంలో వైద్య విద్యను దూరం చేయడం ద్వారా ప్రైవేటు మెడికల్ కళాశాలలకు డిమాండును కల్పించే కుట్రలు చేయడం అంటే అంతకంటే దుర్మార్గం ఇంకొకటి లేదన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి పులివెందుల మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు చేపట్టేం దుకు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసిబాదుల్లా గంగా సురేష్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బ్రహ్మ సాగర్ ఎడమ కాల్వ 400 క్యూసెక్కు నీరు విడుదల

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లలో ఎడమ కాల్వ గేట్లను ఎత్తి 400, క్యూసెక్కుల నీటిని విడుదల, ఏలూరు పార్లమెంట్ సభ్యులు, పుట్టా మహేష్ కుమార్ యాదవ్, తన తండ్రి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలవ లైనింగ్ పనులపై దృష్టి పెట్టకపోవడం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు లైనింగ్ పనులు పూర్తి చేయడం వల్లనే బ్రహ్మ సాగరకు మీరు వస్తుందని, 500 0క్యూసెక్కులు బ్రహ్మ సాగర్ కు వస్తున్నాయని కృష్ణ జలాలు బ్రహ్మ సాగర్ కు రావడం అభినందనీయంగా ఉందని ప్రస్తుతం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 4,3 టీఎంసీ నీరు ఉందని అందులో భాగంగానే బ్రహ్మ సాగర్ ఎడమ కాల్వ కు 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, పుట్టా మహేష్ కుమార్ యాదవ్ సుధాకర్ యాదవ్ కు, లింగలదిన్నె పల్లె క్రాస్ రోడ్డు నుండి బైక్ ర్యాలీతో మఠం 5 రోడ్లకూడలివరకు ర్యాలీ చేపట్టి గజమాలతో స్వాగతం పలికి అనంతరం, బ్రహ్మంగారి ఆలయాన్ని దర్శించుకున్న వారికి ప్రత్యేకంగా, ఆలయ ఫిట్ పర్సన్, జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, శంకర్ బాలాజీ, ఆలయ మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి, ఆలయ మర్యాదలతోప్రత్యేక స్వాగతం పలికి బ్రహ్మం గారిని దర్శించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో, తెలుగు గంగ అధికారులు, చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్ రెడ్డి యస్ ఈ, వెంకటరామయ్య, ఇఇ, చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడు, చెన్న పల్లె సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముడమాల పోలిరెడ్డి , శ్రీ యపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వెల్లటూరు సాంబశివారెడ్డి, కానాల మల్లికార్జునరెడ్డి,పూజ శివ యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మారెమ్మ తల్లికి అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లి: మండల పరిధిలోని మాచి రెడ్డి గారిపల్లె పంచాయతీ మిట్టబిడికిలో వెలిసి ఉన్న మారెమ్మ తల్లి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గ్రామ స్తులు ఉద యం నుండి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరిం చి అభిషే కాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ కు టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యుసిఐఎల్ ప్రమాదాలపై బోర్డు దృష్టికి తీసుకెళ్తాం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కడప రూరల్ : వేముల మండలం ఎం తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం సంస్థ పరిశ్ర మలో ప్రమాదాలు, టైలింగ్ పాండ్ నిర్వహణలో వైఫల్యా లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణపై అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పరిశ్రమల నిర్వహణ, ప్రమాదాల నియంత్రణ అనుబంధ శాఖల అధికారులతో తక్షణమే సమావేశం నిర్వహించాలని చెన్నైలోని కేంద్ర కార్మిక శాఖ, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు అధికారులు దృష్టికి తీసుకెళు తున్నట్టు ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా తెలిపారు. మంగళవారం స్థానిక హెచ్‌మిన్ భవన్ యందు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి. సుబ్బారాయుడు సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ పరిశ్రమలో మానవ వనరుల సంరక్షణపై ప్రత్యేక దష్టి సారించాలని విపత్తులు, ప్రమా దాలు జరిగిన తర్వాత చేపట్టే సహాయక చర్యల కంటే ముంద స్తుగా సంరక్షణ చర్యలు ముఖ్య మన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ చట్ట ప్రకారం యురేనియం పరిశ్రమ నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు దష్టి పెట్టాలన్నారు. ఆగస్టు 30న యురేనియం మైనింగ్ లో బండరాయి ఊడిపడి ప్రమాదం చోటు చేసుకుని వెంకటమురలి అనే ఉద్యోగికి తీవ్ర గాయాలకు గురి అయి పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్న బయటికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనాల చెల్లింపులు, బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపుపై తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలన్నారు.

20న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 2024 వ తేదీన శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల కు రాజంపేట లోని పాలిటెక్నిక్ కళాశా లలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి, సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వి నియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ. ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి తెలియజేశారు, ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఇంట ర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు , 9603770097, 8897776368, ఫోన్ నంబర్స్ కు సంప్రదించగలరని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https:// skilluniverse. apssdc.in లో రిజిస్టర్ చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగ స్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర- సుండుపల్లె: మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యర్రపురెడ్డి శివరామి రెడ్డి పేర్కొన్నారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుండుపల్లె విద్యార్థినీ విద్యా ర్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహా రం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నాయకులు, ఈవోపీఆర్డీ సురేష్ బాబుతో పాటు,అధికారులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ, జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు శివరామ నాయుడు, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ జగదీష్ స్వామి, మండల బి.జె.పి,అధ్యక్షులు నాగరాజ, జనసేన వీర మహిళ రెడ్డిరాణి, స్కూల్ చైర్మన్ గౌస్ పంచాయితీ కార్యదర్శులు సురేష్ బాబు, శ్రీనాథ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.